

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఆనం



**నెల్లూరు, మార్చి 9, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోన 27 మంది బాధిత కుటుంబ లబ్దిదారులకు రూ.48 లక్షల 60 వేల విలువైన చెక్కులను రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలు మర్రిపాడు-8, ఆత్మకూరు -3, చేజర్ల-5, సంగం-3, ఏఎస్ పేట -4, అనంతసాగరం,-1, ఇతర మండలాల్లోని నలుగురికి కలిపి మొత్తం 27 మంది లబ్దిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నామని ఆయన వివరించారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షం శాసనసభకు గౌరవం ఇవ్వని, ప్రజా తీర్పుకు తిలోకదాలిచ్చే పక్షాలను ప్రజలు శాశ్వితంగా తప్పిస్తారని రామనారాయణరెడ్డి తెలిపారు.

## సాంకేతికత వల్ల దొంగతనాలు అరికట్టవచ్చు




**కోవూరు, మార్చి9 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలతో కలిసి జిల్లా ఎస్పీ కృష్ణాకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు వలన సాధ్యమైనంత వరకు దొంగతనాలను అరికట్టేందుకు అవకాశం ఉందన్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల ఏర్పాటు వలన ఈ దొంగతనాల శాతం కూడా తగ్గిందన్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించి సీఐను, ఎస్సైను అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ శ్రీనివాస్, పార్టీ నాయకులు పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోదూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, శేషయ్య, శ్రీనివాసులురెడ్డి, బాల రవి, జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాధాకృష్ణ, టి. అశోక్‌రెడ్డి, ఆదాల శివారెడ్డి, రవీంద్రరెడ్డి, సుధాకర్, ఎన్. వెంకట్ , వేగూరు సర్పంచ్ అమరావతి, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జనసేన నాయకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, మున్వర్‌బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు సూబ్బారావు, చక్రవర్తి, పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం

**నిరుపేదల ఆశీస్సులే చంద్రబాబుకు శ్రీరామరక్ష**

**రూ. 75 లక్షల మేర చెక్కులు పంపిణీ**



**కోవూరు, మార్చి9 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలవ్యవధిలో ఇప్పటివరకు 8 సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగిందని, ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలు పేర్కొన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా 60 మంది బాధిత కుటుంబాలకు రూ. 75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్దికాలం వ్యవధిలోనే ఇప్పటివరకు 7 సార్లు చెక్కులు అందజేశామన్నారు. గతంలో నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేస్తే ఎప్పుడు వస్తుందో తెలియదన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలో అయినా అనారోగ్యపీడితులు సహాయం కోసం దరఖాస్తు చేసుకుంటే వెంటనే వాటిని పరిశీలించి మానవతా దృక్పదంతో మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలో ఒక కోటి 40 లక్షల మేర విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మానవతా విలువలు కలిగిన ఏకైక ప్రభుత్వం మాదేనని, అటువంట విలువలు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇటువంటి ప్రభుత్వం కావాలనే ప్రజలు ఓట్లు వేసి బ్రహ్మరథం పట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న పలువురు తమను ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ శ్రీనివాస్, పార్టీ నాయకులు పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోదూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, వేగూరు సర్పంచ్ అమరావతి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, శేషయ్య, శ్రీనివాసులురెడ్డి, బాల రవి, జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాధాకృష్ణ, టి. అశోక్‌రెడ్డి, ఆదాల శివారెడ్డి, రవీంద్రరెడ్డి, సుధాకర్, ఎన్. వెంకట్ ,శివరామకృష్ణారెడ్డి, పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, వీరేంద్ర చౌదరి, వెంకటరమణమ్మ, శ్రీహరి, కిషోర్ యాదవ్, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సుధాకర్‌రెడ్డి, జనసేన నాయకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, మున్వర్‌బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు సూబ్బారావు, చక్రవర్తి, పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఒకే రోజు 105 అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు రూరల్ ఎమ్మెల్యే

**- 60 రోజుల్లో పనులు పూర్తిచేసి, ప్రజలకు అంకితం చేస్తాం**



**నెల్లూరు రూరల్, మార్చి 9, ప్రభాతవార్త** నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తలపెట్టిన ఒకేరోజు 105 అభివృద్ధి పనులకు శంఖుస్థాపనల కార్యక్రమం అత్యంత ఘనంగా వేలాదిమంది ప్రజల సమక్షంలో జాతరను తలపించే రీతిలో సాగింది. ఎక్కడికక్కడ స్థానిక ప్రజలే అతిథిలుగా, స్థానిక ప్రజలచేత శంఖుస్థాపనలు రూరల్ ఎమ్.ఎల్.ఏ. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దగ్గరుండి చేయించారు. కొన్ని ప్రాంతాలలో రూరల్ ఎమ్.ఎల్.ఏ. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మరికొన్ని ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మరికొన్ని ప్రాంతాలలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, మరికొన్ని ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జులు, ముఖ్యనేతలు దగ్గరుండి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ ఒక్కరోజే 105 శంఖుస్థాపనలు ప్రజలచేత చేయించామని తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో మరో 198 చోట్ల అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరగబోతున్నాయని, వీటన్నింటిని 60 రోజుల్లో పూర్తిచేసి, మే 20వ తేది ప్రజలకు అంకితం చేస్తాం. రూరల్ తెలిపారు. మొత్తం 303 అభివృద్ధి పనులకు అయ్యే ఖర్చు దాదాపు 40 కోట్ల రూపాయలని, తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చినతరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ 8 నెలల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పూర్తిచేసిన, ప్రస్తుతం జరుగుచున్న మరియు నేడు ప్రారంభం కాబోతున్న అన్ని అభివృద్ధి పనులు కలిపి 191కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, ఇందులో 75 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గ బైపాస్ రోడ్డులో 2 ఫ్లైఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. మిగతావాటిలో కొన్ని పూర్తిచేశామని, కొన్ని జరుగుచున్నాయని, కొన్ని చివరిదశలో ఉన్నాయని, మరికొన్ని నేడు ప్రారంభం కాబోతున్నాయి. ఇంతటి గొప్ప అవకాశం నాకు అందించిన భగవంతుడికి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువనాయకుడు నారా లోకేష్‌కి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, మునిసిపల్ శాఖామంత్రి వర్యులు పొంగూరు నారాయణకి, అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అక్షరాల 60 రోజుల్లో ఈ అభివృద్ధి పనులు పూర్తిచేసి, మే 20వ తేదీన ప్రజలకు అంకితం చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి9, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 56.646టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 550, పెన్నా డెల్టాకు 1150, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.497 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## సేవే వి.పి.ఆర్ ఫౌండేషన్ లక్ష్యం




**కందుకూరు , మార్చి 9, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం లో 150 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ల వితరణ దివ్యాంగుల కళ్ళల్లో సంతోషం.. మదినిండా ఆత్మ విశ్వాసంతమకు అండగా నిలబడిన వేమిరెడ్డిపై హర్షాతిరేకాలుసేవే లక్ష్యంగా ఏర్పడిన విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో ముఖ్యఘట్టం చోటుచేసుకుంది. కందుకూరు నియోజకవర్గంలోని దాదాపు 150 మంది దివ్యాంగులకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ సైకిళ్ల అందజేత కార్యక్రమం ఘనంగా సాగింది. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే దివిశివరం తదితరులు హాజరయ్యారు.

◆ ట్రై సైకిళ్ల వితరణలో భాగంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్ళిన ఎంపీ వేమిరెడ్డి వారి బాగోగులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ట్రై సైకిళ్ళ ఎలా నడపాలో వారికి వివరించారు. దివ్యాంగుల సంతోషాన్ని ఆయన ప్రత్యక్షయంగా చూశారు. ప్రజాసేవ లక్ష్యంగా సాగుతున్న ఆయనకు దివ్యాంగులు సంపూర్ణ ఆశీస్సులు అందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజల సేవే లక్ష్యంగా 2015లో విపిఆర్ ఫౌండేషన్ స్థాపించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక గ్రామాలు తిరిగామని, ఆ సమయంలో దివ్యాంగుల అవస్థలను ప్రత్యక్షంగా చూసామన్నారు. ఆ సందర్భంగా దివ్యాంగులకు తప్పకుండా ట్రై సైకిళ్ల అందించాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. అందులో భాగంగా ప్రత్యేక టీం ద్వారా అన్ని నియోజకవర్గాల్లో సర్వే చేయిస్తూ అర్హులైన వారికి ట్రై సైకిళ్ల అందిస్తున్నామన్నారు. కందుకూరు నియోజకవర్గంలో దాదాపు 150 మందికి ట్రై సైకిల్స్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని, కందుకూరు ప్రజలకు తప్పకుండా మంచి పాలన అందిస్తామన్నారు. అలాగే దివ్యాంగుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపేలా ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

◆ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వలాభం ఆశించకుండా ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, కందుకూరు నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి సేవలను ఆయన కొనియాడారు. జిల్లావ్యాప్తంగా ఫ్లోరైడ్ నీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారని, ఎంపీ కాకముందు నుంచే అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. కందుకూరుపై ఆయన ప్రేమ ఎప్పటికి ఇలాగే ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

◆ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిరాకతో టిడిపి బలం పెరిగిందన్నారు. ఒక మంచి మనిషి సేవా భావం ఉన్న వ్యక్తి జిల్లాకు ఎంపీగా ఉండడం గర్వకారణం అని కొనియాడారు. ఎంపీ వేమిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. రాజకీయాల్లోకి రాక ముందు నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజా సేవ చేస్తున్నారని గుర్తు చేశారు.

మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మాట్లాడుతూ జిల్లాలో ప్రజాసేవ చేయడంలో వేమిరెడ్డి దంపతులను మించిన వారు లేరన్నారు. రాజకీయాలతో దీనికి సంబంధంలేదని, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు కందుకూరు ప్రజలకు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి మంచి మనిషిని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎందుకు వదులుకున్నారో అర్థం కావడం లేదన్నారు. వేమిరెడ్డి సేవలు కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి చాలా అవసరమని, ఈమెట్ట ప్రాంతంలో మరింతమందికి ఉపయోగకర పాలన సాగించాలని కోరారు.

◆ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీ రెడ్డి , టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, చిత్తారి మల్లికార్జున, పొట్టేళ్ల మురళి, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు మరియు నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత కోసం వైఎస్సార్‌సీపీ ఉద్యమ బాట

**- విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లితండ్రులతో కలిసి చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం**

**- మార్చి 12న యువత పోరు పేరుతో జిల్లా కేంద్రంలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా**



**నెల్లూరు రూరల్, మార్చి 9, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డా కఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించుకుండా, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా టీడీపీ ప్రభుత్వం విద్యార్థులను చదువులకు దూరం చేయడంతో పాటు నిరుద్యోగులను దగా చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణిగోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ఉద్యమబాట పట్టనున్నట్లు చెప్పారు. మార్చి 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లితండ్రులు, నిరుద్యోగులతో కలసి పోరుబాట చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆరోజు బుధవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు వెళ్లి అక్కడ నిరసన తెలియజేసి కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ˇయువత పోర్మకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను పలు నియోజకవర్గాల ఇన్‌చార్జులు, విద్యార్థి సంఘ నాయకులు, పార్టీ నాయకులతో కలసి కాకాణి ఆవిష్కరించారు. ఆదివారం నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు అన్ని రంగాల వారిని మోసం చేసినట్లుగానే విద్యార్థులను, యువతను కూడా మోసం చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు కంటతడిపెడుతున్న పరిస్థితులు ఏర్పడిందని చెప్పారు. ఫీజు రియింబర్స్‌మెంట్ లేకపోయేసరికి కళాశాల యాజమాన్యాలు ఫీజు బకాయిలున్నాయని విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వడం లేదని దీంతో పరీక్షలను రాయనివ్వడం లేదన్నారు. పరీక్షలు రాసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకున్నా అప్పటి పరిస్థితులు దృష్ట్యా శాసనమండలి ఎన్నికలు రావడంతో వాయిదా పడిందన్నారు. అయితే ఇలోపు చంద్రబాబు మనసు కరిగి విద్యార్థులు, యువతపై కనికరిస్తారేమోననుకుంటే ఆయన ఈరోజు నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థులు తమ భవిష్యత్తు బాగుండాలన్న ఉద్దేశంతో వారికి విద్యనభ్యసించడంలే ఇబ్బందులు ఉండకూడదని దివంత నేత డాక్టర్ వైఎస్సార్ ఫీజు రియింబర్స్‌మెంట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆతరువాత ఈపథకాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా ఇబ్బంది లేకుండా కొనసాగించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా కొనసాగుతుందని తలచి అనేక మంది విద్యార్థులు స్కూల్స్‌లో చేరడం జరిగిందన్నారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రూ.8వేలకోట్లు ఖర్చుతో ఆంధ్రరాష్ట్రంలో 18మెడికల్ కళాశాలలను తీసుకొస్తే వాటిని ప్రైవేట్ పరం చేయడం, కొన్ని దగ్గర్ల మాకు సీట్లు అవసరం లేదని ఎంసీఐకి రాయడం వంటి దుస్సాహసం ఏ ముఖ్యమంత్రికానీ ఏప్రభుత్వం కానీ చేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని లేని వారికి నిరుద్యోగ భృతి ద్వారా నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తానని చెప్పి మొండి చెయ్యిచూపించారన్నారు. విద్యార్థులు, యువకుల జీవితాలతో చంద్రబాబు చెలగాటమాడే విధంగా ప్రవర్తిస్తున్నాడని దుయ్యబట్టారు. జిల్లా నలుమూల నుంచి విద్యార్థులు, వారి తల్లితండ్రులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైస్సార్‌సీపీ వెంకటగిరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిగమురళి, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అశ్రిత్‌రెడ్డి, నాయకులు వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా నెల్లూరు

**ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్**

**పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి**



**కోవూరు మార్చి 9 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాను డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ప్రత్యేక దృష్టి సారించారని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కోవూరు లోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రాత్రి పిపి ఆర్ మైనింగ్ ఇన్ఫ్రా సి ఎస్ ఆర్ ఫ్రెండ్స్ ద్వారా కోవూరు పోలీస్‌స్టేషన్ కు అవసరమైన మూడు వాహనాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ మాటల మనిషి కాదని చేతలు మనిషి అని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో ఎక్కడ ఏదైనా జరిగితే క్షణంలో దానికి సంబంధించిన సమాచారం వస్తుందన్నారు ఏదైనా నేరం జరిగితే ట్రాకింగ్ చేయడం కూడా సులభం అవుతుంది అన్నారు వీటివలన నేరాలు శాతం కూడా తగ్గేందుకు అవకాశం ఉందన్నారు ఎంతో సౌమ్యంగా ఉండే జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మన జిల్లాకు రావడం ఎంతో అదృష్టం అన్నారు కోవూరు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి 120 సంవత్సరాలు పూర్తి అయిందని దీన్ని పునర్మాణకు అవసరమైన డీటెయిల్స్ రిపోర్ట్ ఇస్తే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసేలా తమవంతు చర్యలు తీసుకుంటామని ప్రజల పోలీసుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు ఇటువంటి మంచి కార్యములో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.సిఎస్ ఆ నిధుల ద్వారా పోలీస్‌శాఖ అవసరమైన ఈ మూడు వాహనాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి** మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు జరిగాయని చిన్నపిల్లలు వృద్ధులని చూడకుండా అనేక ఘోరాలు కూడా ఈ నియోజకవర్గంలో చోటుచేసుకున్నాయన్నారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అటువంటి అరాచకాలకు నేరాలకు చోటు లేకుండా పోయిందన్నారు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కొన్ని అరాచక శక్తులు నేరాలను పెంచి పోషించాయన్నారు అటువంటి వారిపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి. పెట్టాలన్నారు అదేవిధంగా కోవూరు నియోజకవర్గం లోనికళాశాలలు పాఠశాలల ప్రాంతాల్లో పాఠశాలలు వదిలిన సమయాల్లో పోలీసులు ప్రత్యేక గస్తీ పెట్టాలని ఈ సందర్భంగా ఆమె జిల్లా ఎస్పీకి సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసులకు వాహనాలు ఆధునిక సీసీ కెమెరాలు చాలా అవసరం అన్నారు ప్రజలు ప్రశాంతంగా జీవనం గడపాలంటే శాంతి పద్ధతుల పరిరక్షణ చాలా అవసరం అన్నారు పోలీస్ శాఖ ఆధునీకరణకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకై ప్రభుత్వంతో పాటు పారిశ్రామిక సంస్థలు కూడా చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ మైనింగ్ ఇన్ఫ్రా సిఎస్ఆర్ పందు ద్వారా సామాజిక భద్రతకు అవసరమైన వాహనాలు సీసీ కెమెరా లు అందజేసే కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ రూరల్ డీఎస్పీ శ్రీనివాస్, పార్టీ నాయకులు పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోదూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, శేషయ్య, శ్రీనివాసులురెడ్డి, బాల రవి, జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాధాకృష్ణ, టి. అశోక్‌రెడ్డి, ఆదాల శివారెడ్డి, రవీంద్రరెడ్డి, సుధాకర్, ఎన్. వెంకట్ , వేగూరు సర్పంచ్ అమరావతి, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జనసేన నాయకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, మున్వర్‌బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు సూబ్బారావు, చక్రవర్తి, పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## చలో పిఠాపురంకి తరలిరండి

**జనసేన పోస్టర్లు ఆవిష్కరించిన జనసేన నేతలు**



**సంగం మార్చి 9 ప్రభాతవార్త** సంగం మండలం జనసేన నాయకులు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. జనసేన పార్టీ అదినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు,టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ ఆశీస్సులతో సంగం మండల జనసేన పార్టీ సీనియర్‌నాయకులు మరియు ఆత్మకూరు నియోజకవర్గం చిరంజీవి యువత అద్యక్షులు దాడి భాను కిరణ్ నేతృత్వంలో సంగం మండలం బంగ్లా సెంటర్‌లో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 14 వ తేదిన జరగబోయే పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దాడి భాను కిరణ్ మాట్లాడుతు దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు బడిదుడుకుల తరువాత అధికార బాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జనసేన పార్టీ ఆవిర్భావం జరుగుతుందని అన్నారు. సంగం మండలంలో జనసేన నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ సంగం మండల ఉపాధ్యాక్షులు చల్లా రవిచంద్ర, సంగం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దంతాల హజరత్, సంగం మండలం జనసేన పార్టీనాయకులు యామల రాజా, సంగం మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాపిన అనీల్, గుంజి జయరాజు,జనసేన పార్టీ సంఘం మండలం నాయకులు అహ్మద్‌భాషా, జనసేన పార్టీ సంఘం మండల నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు, జనసే పార్టీ సంగం మండలం సోషల్ మీడియా నాయకులు అవినాష్‌రెడ్డి, దారాకిషోర్, వంగల్లు జనసేన పార్టీనాయకులు రాకేష్, చందు,దువ్వూరు జనసేనపార్టీనాయకులు తాజుద్దీన్, రహీం, చిరంజీవి,తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా

**- జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి**



**కలువాయి మార్చి 9 ప్రభాతవార్త** ప్రజా సమస్యలపై నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలకు హాజరు కాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని కలువాయి జడ్‌పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.అదివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి ఆర్ లక్ష్మీ దేవి అద్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై అధికారులు సమావేశం దృష్టికి తీసుకొని వచ్చారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు పంగా పెంచల నరసారెడ్డి,ఎంపిడిఒ భవానీ, ఎంపిటిసిలు,గ్రామాల సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

## సీపీఎండబ్ల్యూఏ సేవలో ప్రశంసనీయం

**- ఘనంగా పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ 8వ వార్షికోత్సవం**



**నెల్లూరు, మార్చి 9, ప్రభాతవార్త-వైద్యం** కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్; తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్‌అజీజ్ కొనియాడారు. ఆదివారం నగరంలోని అభిరామ్ హోటల్ నందు కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 8వ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఖాజామియా సభా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ కొన్నేళ్ల కిందట గ్రామాల్లో ఎటువంటి మెరుగైన కార్యాలు లేని సమయంలో వీరు గ్రామాల్లో వైద్య సేవలు అందించారని తెలిపారు. 2017 లో గ్రామీణ వైద్య సేవలు అందించారని తెలిపారు. 2017లో గ్రామీణ వైద్య సేవకులుగా ఒక ప్రణాళికబద్ధంగా గుర్తింపు ఇవ్వాలన్న ఆలోచనతో టీడీపీ ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపే గుర్తింపు ఇస్తానని చెప్పి మాట తప్పి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవోను విస్మరించిందని అన్నారు. గ్రామీణ వైద్య సేవకులుగా గుర్తింపు ఇవ్వాలని వీరు కోరుతున్నారని తెలిపారు. వీరు చేస్తున్న సేవలకు గుర్తింపు ఇవ్వాలన్నా చట్టబద్ధతే తేవాలన్నా ఒక ప్రణాళిక అవసరమని అన్నారు. ఏ ప్రతిపాదికన వీళ్ళకి గుర్తింపు ఇవ్వాలో వీరినే ప్రణాళిక రూపొందించమని అడిగామని అన్నారు. తద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి వీరికి గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరాజ్, భాను కిరణ్, చాన్ భాషా, ఖాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణచైతన్య విద్యాసంస్థల క్రీడా సంబరాలు



**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్థానిక కాకుటూరులోని కృష్ణచైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో విద్యార్థుల క్రీడా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, డైరెక్టర్ పి.రాణా ప్రమోద్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు చదువుతోపాటూ క్రీడలు, పోటీ పరీక్షలు అన్నీ రంగాల్లో రాణించాలన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమమైన చదువుతోపాటూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. క్రీడల్లో రాణించేవారు అన్నీ రంగాల్లో రాణిస్తారన్నారు. ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. అనంతరం ఎంబిఏ,ఎంసిఏ,పిజీ విద్యార్థులకు క్రికెట్, కబ్బడీ,వాలీబాల్, షటిల్, వంటి వాటిలో పోటీలు నిర్వహించి ఉత్తమంగా నిలిచిన వారికి ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ టి.జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాద్, ఫణికుమార్, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలినేనిపాలెంలో వీధిలైట్లుకు మరమ్మత్తులు



**వలేటివారిపాలెం మార్చి 9, ప్రభాతవార్త** మండలంలోని పోలినేనిపాలెంలో వీధిలైట్లుకు శుకృవారం మరమ్మత్తులు చేపట్టారు. సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంతో స్థానిక నేత అనుమోలు సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ గ్రామంలో ఇటీవల వర్షాల సందర్భంగా పలు స్దంబాలకు గల వీధిలైట్లు మరమ్మత్తులకు గురైనవి. దీంతో ప్రజల రాకపోకలకు రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంది. ఇందుకు స్పందంచిన సర్పంచ్ అమరేశ్వరి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబందిత అధికారులకు సూచించారు. దీంతో సుబ్బారావు పర్యవేక్షణలో కార్యదర్శి వెంకటేశ్వర్లు గ్రామంలోని స్దంబాలకు వీధిలైట్లు అమర్చారు.

## టిడిపి ఎమ్మెల్సీగా మరోసారి బీద రవిచంద్ర



**కావలి, మార్చి 9 ప్రభాతవార్త** ఎమ్మెల్యేకోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా టిడిపి మాజీ జిల్లా అద్యక్షుడు బీద రవిచంద్రపేరును టిడిపి ఖరారుచేసింది. ఈ వార్త ఆదివారం దావానలంలా వ్యాపించడంతో మరీముఖ్యంగా కావలి నియోజకవర్గంలో టిడిపిలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. 2015లో స్థానికసంస్థల ఎమ్మెల్సీగా బీద ఎన్నికయ్యారు కూడా. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్నారు. కావలి నియోజకవర్గం అల్లూరుమండలం యిస్కపల్లిలో జన్మించిన బీద రవిచంద్ర టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎదిగి రాజకీయాల్లో ప్రత్యేకతను చాటిచెప్పారు. బీద సోదరుడు బీద మస్తాన్‌రావు రాజ్యసభసభ్యుడుగా కొనసాగుతున్నారు. తెలుగుదేశంపార్టీలో ఇద్దరు అన్నదమ్ములు కీలకపదవుల్లో కొనసాగడంతో ఈ జిల్లా రాజకీయం కొత్తపుంతలు తొక్కుతుందన్న భావనలు రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో బీద సోదరులిద్దరూ కీలకపదవుల్లో రాణించడంతో ఈ జిల్లాలో వారి అనుచరవర్గం ఆనందోత్సాహాల్లో ఉన్నారు.

## బీద రవిచంద్రను ఎమ్మెల్సీగా ప్రకటించడంతో కావలిలో సంబరాలు



**కావలి, మార్చి09 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర 2వసారి ఎమ్మెల్సీగా నియమింపబడడంతో ఆదివారం రాత్రి కావలిలో సంబరాలు అంబరాన్నంటాయి. కావలికి సమీపంలోని జమ్మలపాలెం కెవిఆర్ కళ్యాణమండపంవద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు నాయకత్వంలో భారీగా బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. రవిచంద్ర జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు భారీగా పాల్గొన్నారు.

## పాఠశాలల విలినీం ప్రక్రియపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సమీక్షా



**బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త** నియోజకర్గంలో వివాద రహితంగా పాఠశాలల విలీన ప్రకియ చేపడతామని కోవూరు శాసన సభ్యులువేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కున్నారు. మాగుంటలేవుట్‌లోని విపిఆర్ నివాసంలో నియోజకర్గం పరిధిలోని 5 మండాలల విద్యాశాఖాధికారులు అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే బుచ్చి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ గ్రామాలలో పాఠశాలల విలీనాలకు సంబంధించి వస్తున్న స్దానిక అభ్యంతరాలను విద్యాశాఖాధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు.తల్లిదండ్రులు మండలా విద్యాశాఖాధికారుల అభిప్రాయాలను తెలుసుకున్న ఆమె విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా వివాద రహితంగా పాఠశాల విలీన ప్రక్రియ చేపట్టాలని ఆమె సూచించారు. అవసరమైతే విద్యాశఖ మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి కోవూరు నియోజకర్గం పరిధిలో ప్రస్తుతం ఉన్న 345 పాఠశాలల సంఖ్యును పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా డిప్యూటి విద్యాశాఖాధికారి వెంకటేశ్వరనాయక్, టిడిపినాయకులు బత్తల హరికృష్ణ, మోర్ల మురళీ, బుచ్చి 6 వవార్డు కౌన్సిలర్ రహమత్‌బాషా, టిడిపి మైనార్టీనాయకులు పఠాన్ మహబూభాషా, ముంగమూరు శ్రీహరిరెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి,అడపాల శ్రీదర్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి,జనసేన నాయకులు,చప్పిడి శ్రీనివాసులురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య ఆదిత్య 4వ వర్ధంతి కార్యక్రమం



**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త-విద్య** సంఘ సంస్కర్త, ఆచార్య విద్యాసంస్థల అధినేత, ఆచార్య ఆదిత్య 4వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని స్దానిక ఆదిత్య విద్యాసంస్థల్లోబంధువులు, పుర ప్రముఖులు, విద్యాసంస్థల నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్దానిక గీతామాయి వృద్దుల ఆశ్రమంలో అన్నదాన, వస్త్రదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా విద్యాసంస్దల కార్యదర్శి ఎం.కృష్ణారెడ్డి, కరస్పాండెంట్ టి.వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతు స్వయం సేవక్‌గా, సంఘ సంస్కర్తగా ఆచార్య ఆదిత్య చేసిన సేవలు గర్వకారణమన్నారు. ఎపిఆర్‌జేసి, పాలిటెక్నిక్ కోచింగ్‌ను నగరానికి ఆయన పరిచయం చేశారన్నారు. విద్యావేత్తగా, రాజకీయ ప్రముఖులుగా ఆయన విభిన్న ప్రతిభను చూపించారన్నారు. ఎంత ఎదిగిఉన్నా ఒదిగిఉండాలనే మాటకు నిలువెత్తు నిదర్శనం ఆచార్యల ఆదిత్య అని, ఆయన ఆశయసాధనకు యువత పాటుపడాలన్నారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వ్యవసాయ సంఘం నాయకులు చిరసాని కోటిరెడ్డి, ప్రముఖ రచయిత పొట్లూరు సుబ్రహ్మణ్యం, విజయరామ చౌదరి,విద్యాసంస్దల సిఈఓ శ్రీనివాసురావు, ప్రిన్సిపాల్ పులయ్య, కె.అంకయ్య,ఏ.శ్రీనివాసులురెడ్డి,కార్తీక్,కె.శివతేజ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిప్రదక్షణంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



**బిట్రగుంట మార్చి 9(ప్రభాతవార్త):** బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీవారి అమ్మవార్ల ఉత్సవమూర్తుల విగ్రహాల గిరిప్రదక్షిణతో అంగరంగ వైభవంగా గోవింద నామస్మరణతో ప్రారంభమైనాయి.వారం రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులు విశేషంగా పాల్గొనేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అన్ని శాఖల అధికారులతో సమన్వయపర్చుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ సందర్భంగా గిరి ప్రదక్షణలో పాల్గొన్న కావలి శాఖ సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చెప్పారు.గిరిప్రదక్షణ సందర్భంగా శ్రీస్వామివారి, అమ్మవార్ల వేశాధారణతో చిన్నారులు, కోలాటలాప్రదర్శనలు నిర్వహించారు. కోలాటలాప్రదర్శన లో ఎంఎల్ఎ కృష్ణారెడ్డి కూడా పాల్గొని వారిని ఉత్సాహపరిచారు ఇంకా ఈ కార్యక్రమం లో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ,ఆలయ ఈఓ రాధాకృష్ణ, మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ శ్రీరామ్ మాల్యాద్రి , బచ్చు అమరా చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ కృష్ణకుమార్, సంధ్య దంపతులు, జనసేననేత అలహరి సుధాకర్, బీజేపీ నేత గుండవల్లి భరతకుమార్, దేవరాల సుబ్రహ్మణ్యం పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.. వైభవంగా అంకురారోపణ : బ్రహ్మోత్సవాల ప్రారంభసూచికగా అంకురారోపణ కార్యక్రమం జరిగింది. పుట్టామన్ను తెచ్చి నవదన్యాలతో శాస్త్రోక్తకంగా ఈ కార్యక్రమం వేదంపండితులు నిర్వహించారు.



## ఆదిపత్యపోరుతో నిర్లక్ష్యానికి గురవుతున్న రోళ్లపాడు ఆలయం

**ఆదాయం ఘనం-వసతులు శూన్యం**



**వలేటివారిపాలెం మార్చి 9, ప్రభాతవార్త** మండలంలోని రోళ్లపాడులోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది.గ్రామస్తుల ఆదిపత్యపోరుతో అభివృద్ధికి నోచుకోవడం లేదు.పరిసర గ్రామాలైన రోళ్లపాడు,చౌటపాలెం, లింగపాలెం, పోలినేనిపాలెం,విప్పగుంట తదితర గ్రామాల నుంచి నిత్యం భక్తులు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. క్రీ.శ.14వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయ నిర్వహణ నిమిత్తం పూర్వీకులు సుమారు 70ఎకరాలు భూమి ఉంది.దీనిని దేవుడు మాన్యంగా పిలుస్తుంటారు.ఏటా రూ.15లక్షల దాకా కౌలు వస్తుంది. ఈ లెక్కన సుమారు 20లక్షల దాకా బ్యాంకు డిపాజిట్ ఉన్నట్లు అంచనా.ఈ ఆలయం దేవాదాయ శాఖలో రిజస్టర్ అయి ంది.గ్రామస్తులే నిర్వహిస్తున్నారు.దీంతో గ్రామస్తుల్లో అనైక్యత చోటుచేసుకుంది.ఆదిపత్యపోరు ఎక్కువైంది. దీంతో ఆలనాపాలనా గాలికొదిలేశారు.నిత్యనైవేద్యం అడ్రసు లేదు.సుమారు రూ.7వేల జీతంతో పూజారిని నియమించారు. గ్రామస్తుల అనైక్యతతో ఆయన అపుడపుడు వచ్చిపోతుంటారు.నిత్యపూజలు,నైవేద్యం అడ్రస్ లేదు.దీంతో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు.లక్షలాది రూపాయల ఆదాయ వనరులు గల ఆలయాన్ని అభివృద్ధి చేయకపోగా నిర్లక్ష్యంకు గురవుతుంది.నిధులు లేని దేవాలయాలను సైతం ప్రభుత్వమే ఆదుకొంటుంది.జీతభత్యాలు చెల్లించి పూజారిని నియమిస్తుంది.ఇక్కడ లక్షలాదిరూపాయలు ఆదాయ వనరులు ఉన్నాయి.అయినా ఆలయాభివృద్ధిని గురించి పట్టించుకోవడంలేదు. ఈవోని నియమించాల్సిందిగా పలువురు కోరుతున్నారు. ఆదాయ వనరులు గల ఆలయాన్ని దేవాదాయ శాఖ పర్యవేక్షించాలి. ద్వజస్దంబం, ముఖమండపం, గదులు నిర్మించాలి ్సందిగా పలువురు కోరుతున్నారు.

## నిరసన కార్యక్రమానికి తరలిరావాలి



**కోవూరు, మార్చి9 ప్రభాతవార్త :** రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు వ్యతిరేక పాలన చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై సోమవారం ఉదయం 9 గంటలకు విడవలూరు మండలంలో చేస్తున్న నిరసన కార్యక్రమానికి కోవూరు మండలంలో ఉన్న వైసీపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి కోరారు. కోవూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే ఈ నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి , ఇతర సీనియర్ నాయకులు పాల్గొంటారని , దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమానిన విజమయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## వైసిపి కార్యకర్తకు అండగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 9, ప్రభాతవార్త** ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి ల్యాండ్రి బండిని కోల్పోయిన.. నెల్లూరు మూడో డివిజన్ వైసీపీ కార్యకర్త ధోబి ప్రసాద్‌కి నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అండగా నిలిచి నూతన ల్యాండ్రి బండిని అందజేశారు. ప్రసాద్ తిరిగి తన వృత్తిని కొనసాగించుకుంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా కుటుంబ పోషణ జరుపుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## కోడి పందాల స్దావరాలపై పోలీసుల దాడులు

**కలువాయి మార్చి 9 ప్రభాతవార్త** కలువాయి మండలంలోని చింతలాత్మకూరు పరిసరాల పరిధిలో ఆదివారం కోడి పందాలు నిర్వహిస్తున్న వారిపై రాపూరు సిఐ సత్యనారాయణ ఆద్వర్యంలో దాడులు నిర్వహించారు. ఇందులో 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోగా వారి వద్ద 12 వేల 8 వందలు నగదు 20 బైకులు,8 కోళ్ళు స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

## గెలుపోటములు సహజం-కలిసిఉంటే విజయం మనదే.

**వలేటివారిపాలెం మార్చి 9, ప్రభాతవార్త** రాజకీయా ల్లో గెలుపోటములు సహజమని పలువురు మండల వైసీపీ సీనియర్ నేతలు నలమోతు చంద్రమౌళి, కాకు వెంకటస్వామిలు అన్నారు. ఇటీవల ఎన్నికల్లో కేవలం 11 సీట్లుకి పరిమితమైనామని అధైర్యపడొద్దని సూచించారు. ఆదివారం వలేటివారిపాలెం వైసీపీ కార్యాలయంలో మండల కమిటీల ఏర్పాటు నిమి త్తం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పోలినేనిపాలెం ఎంపీటీసీ రవీంద్ర అధ్యక్షత వహించారు.పార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మినర సింహం సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు.పార్టీ అధిష్టానం లక్ష్మినరసింహం ను అధ్యక్షుడిగా నియమించడాన్ని చప్పట్లు ద్వారా ఆమోదించారు. అనంతరం అధ్యక్షుడుఅనుమోలు ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్ణయానుసారం మండల కమిటీ సభ్యులతోపాటు వివిధ విబాగాల కమిటీలను ఏర్పాటుచేయాల్సి ఉందన్నారు. అందరకి ఆమోదయోగ్యమైన, ఉత్సాహవంతులైన వ్యక్తులను ఆ యా గ్రామాల నుంచి సూచించాలని కోరారు. తదుపరి సీనియర్‌నేత చంద్రమౌళి మాట్లాడుతూ తమ పార్టీ కేవలం 11సీట్లకే పరిమితమైనామని అధైర్యపడొద్దన్నారు. ఒకప్పుడు దేశరాజకీయాల్లో చక్రం త్రిప్పిన తెదేపా, రాజకీయచతురత గలిగిన చంద్రబాబు 2019ఎన్నికల్లో కొత్తగా పార్టీపెట్టిన జగన్ చేతులో కేవలం 23సీట్లకు పడిపోయినట్లు చెప్పారు. కావున రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. కందుకూరు సీటు ఎపుడూ ఏ పార్టీ అయినా 2వేలు, 3వేలు మెజారిటీతో గెలిచేదన్నారు.అయితే ఇటీవల కాలంలో చోటుచేసుకున్న పెనుమార్పులు అందరికి తెలుసన్నారు.అభ్యర్ది కొత్తకావడంతోపాటు తాజాగా నెలకొన్న పలు కారణాలు ప్రభావితం చేశాయని వివరించారు. అయితే గతంలో ఏ పార్టీ వారు ఆపార్టీకే ఓట్లేశేవారని, నేడా పరిస్దితి తారుమారైంది. ఒక పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు ఓట్లేసే రోజులు వచ్చాయన్నారు. ఈ సాంప్రదాయం రాబోయే కాలంలో అన్నిపార్టీలకు వర్తిస్తుందని వివరించారు. ఎన్నికలకు చాలా టైం ఉంది.ప్రస్తుత కమిటీ సభ్యులు ఐక్యంగా,కష్టపడిపనిచేసి సమస్యలను మండల,జిల్లా, రాష్ట్ర కమిటీలద్వారా ప్రొజక్టు చేస్తే మంచి పలితాలు ఉంటాయని చంద్రమౌళి వివరించారు. వెంకటస్వామి మాట్లాడు తూ అనుమోలు లక్ష్మినరసింహంను పార్టీ అధ్యక్షుడు గా ఎంపికచేయడం ప్రశంసనీయం అన్నారు. అందరూ కలిసి ఐక్యంగా పనిచేయాలని సూచించా రు. మరో నేత నాగిరెడ్డి శివరామిరెడ్డి మాట్లాడుతూ కమిటీలలో అన్ని వర్గాలకు సముచితన్యాయం చేయాలని సూచించారు.ఇరపని అంజయ్య మాట్లాడుతూ 27మందితో మండల కమిటీ ఉంటుందన్నారు. అదేవిధంగా సోషల్‌మీడియా, ఆర్టీఐ, పంచాయతీ రాజ్, మైనారిటి, స్టూడెంట్స్, క్రిస్టియన్,ప్రచారం,



రైతు, ఎస్టీ, ఎస్సీ, యూత్ తదితర విభాగాలలో ఒక్కొక్క విభాగంలో 13మంది సభ్యులు ఉంటారని అన్నారు. పంచాయతీరాజ్ నియోజకవర్గవైసీపీ నేత గుత్తా గోపి మాట్లాడుతూ ఉత్సాహవంతులైన వ్యక్తులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. చివరగా సభాధ్యక్షుడు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ గ్రామంలో అన్యాయం జరిగినా అధ్యక్షులవారి ఆధ్వర్యంలో సమిష్టిగా ఎదుర్కొందా మన్నారు. ఎవ రూ అధైర్యపడొద్దన్నారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నేతలు కట్టా హనుమంతరావు, అమ్మపాలెం సర్పంచ్ ఓబులుకొండు, చుండి ఎంపీటీసీ యానాదయ్య, యాళ్ల శివకుమార్‌రెడ్డి, పెయ్యల మల్లికార్జున, కుమ్మర మాల్యాద్రి,పెగడా రవి, శాఖవరం మాజీ డీలరు రత్తయ్య,అనుమోలు సుబ్బారావు, కంచర్ల కోటయ్య,మద్దాలి రామారావు, నలదలపూరు దామా రమేష్,బొమ్మల మాలకొండయ్య, ఉపసర్పంచ్ కల్లూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.సభానంతరం అధ్యక్షుడు అనుమోలును పలువరు శాలువాతో సన్మానించారు.

**గైరుహాజరు:** ఎంపీపీ మౌనిక,జెడ్పీటీసీ ఇంటూరి భారతి, జేసీఎస్ కన్వీనర్,అనుమోలు వెంకటేశ్వర్లు, మండలపార్టీ మాజీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి, సీనియర్ నేతలు ఇంటూరి హరిబాబు, సంజీవరెడ్డి, కంచర్ల బాలాజి,దివి వీరయ్య, ఎల్లయి సీ మాల్యాద్రి,నలగర్ల బ్రహ్మయ్య,పోకూరు చెన్నయ్య, చుండి సర్పంచ్ సతీష్‌లతోపాటు ఉప్పలపాడు, కొండసముద్రం, శింగమనేనిపల్లె, కలవళ్ల,లింగపాలెం, రామచంద్రాపురం, బంగారక్క పాలెం తదితర గ్రామాలనుంచి కార్యకర్తలు పాల్గొనక పోవడం గమనార్హం.వీరిలో కొందరు ఇటీవల నియమించిన కమిటీలను గుట్టుచప్పుడుగా చేశారన్న ఆరోపణలతో వీరు గైరుహాజరైనట్లు సమాచారం.

## కన్నుల పండుగగా శ్రీ చెన్నకేశవుని కళ్యాణం



**కలువాయి మార్చి 9 ప్రభాతవార్త** మండలంలోని కుల్లూరు గ్రామంలో వెలసియున్న నెల్లూరు శ్రీ రాజ రాజేశ్వరీ దేవస్థానంనకు దత్త దేవస్థానం అయిన శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం నందు 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్లకు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పంచామృతాభిషేకం, అగ్ని ప్రతిష్టాపన ,శాంతి హోమాలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం విశిష్టతను భక్తులకు తెలియజేస్తు వేదపండితులు కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.కళ్యాణ మహోత్సవంలో ఉభయకర్తలు మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం, నళనమ్మ దంపతుల ఆధ్వర్యంలో మాదాసు యజ్ఞపవన్ ,అపర్ణా దంపతులు కళ్యాణ మహోత్సవంలో స్వామి వార్లకు పట్టు వస్త్రాలను,ముత్యాల తలంబ్రాలను సాంప్రదాయ బద్దంగా సమర్పించారు.కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మద్యహ్నాం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అదే విధంగా సాయింత్రం స్వామివారిని గరుడవాహనం పైన గ్రామోత్సవం నిర్వహించారు.ఆలయ సింగిల్ ట్రస్టు వెలిశెట్టి ప్రబాకర్‌రావు,కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ప్రతి గిరిజనకాలనీకి సామాజిక భవనాన్ని నిర్మించాలి



కావలిరూరల్, మార్చి 9 ప్రభాతవార్త నిరుపేదలు జీవించే గిరిజనకాలనీలకు సామాజిక భవనాన్ని నిర్మించి కాలనీకి మౌలికవసతులు కల్పించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి మానిటరింగ్ కమిటి మాజీ సభ్యులు ముడిగండ్ల మాల కొండారెడ్డి జిల్లాకలెక్టర్‌ను ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడారు. సమాజానికి దూరంగా, అభివృద్ధికి దూరంగా నివసిస్తున్న నిరుపేద గిరిజనులను జిల్లా ఐటిడిఎ ప్రాజెక్టు నూతన పి.ఓ, జిల్లా కలెక్టర్‌లు గిరిజనకాలనీలను సందర్శించి వారి అభ్యున్నతికి నిరంతరం కృషిచేయాలని కోరారు. నెల్లూరు పార్లమెంటుసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపి నిధులతో ప్రతి గిరిజనకాలనీలో సామాజిక భవనాన్ని నిర్మించి వారిని సాంఘికంగా సామాజికంగా సాంస్కృతిక అభివృద్ధి చెందడానికి ఈ సామాజిక భవనాలు ఎంతగానో తోడ్పడతాయిని తెలియచేశారు. ప్రజాప్రతినిధులుకూడా గిరిజన ప్రతినిధులను, గిరిజన ప్రజానీకాన్ని, గిరిజన సంక్షేమపథకాలపై అవగాహన పెంపొందించి వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

## వైభవంగా శేషవాహనోత్సవం



బుచ్చి మార్చి9 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శేషవాహనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీరుక్మిణి సత్యభామా సమేత శ్రీవేణుగోపాల స్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత సూరా శేషారెడ్డి భార్య సూరా ప్రమీలమ్మ వ్యవహరించారు.కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు.

## ప్రజాసమస్యలపై ప్రజాచైతన్యయాత్రలు : సిపిఎం నేతలు




కావలి, మార్చి 9 ప్రభాతవార్త సిపిఎం రాష్ట్రకమిటి పిలుపుమేరకు ప్రజాసమస్యలపై ప్రజాచైతన్యయాత్రలు చేపడుతున్నట్లు సిపిఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం పట్టణకమిటి ఆధ్వర్యంలో కావలి కసాయివీధిలోని సిపిఎం పార్టీకార్యాలయంలో ప్రజాచైతన్యయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనరాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఎన్నికలపుడు ప్రజలకు అనేకహామీలు ఇచ్చిందన్నారు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పదినెలలు అయినప్పటికి ఇచ్చినహామీలు అమలుచేయలేదన్నారు. పట్టణాల్లో చాలామంది పేదలకు ఇళ్లస్థలాలు, ఇళ్లు లేవన్నారు. అర్హులైన పేదలకు పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇంకా ఇవ్వాల్సి ఉందన్నారు. అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేనున్నానని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడన్నారు. అధికారంచేపట్టిన తర్వాత మాది మంచి ప్రభుత్వమని చెబుతున్నాడన్నారు. అంతేతప్ప సూపర్‌సిక్స్ హామీలను అమలుచేయలేదన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత కరెంటుచార్జీలు ఒకసారి పెంచి అదిచాలక ఇంధనసర్దుబాటు చార్జీలపేరుతో రెండుసార్లుగా పదహారువేల కోట్లరూపాయలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపాడన్నారు. ఇది చూస్తుంటే ప్రజలపై భారాలు, ఆదానికి లాభాలు చేకూర్చే విధంగా ఉన్నదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విధానాలను ఆయన దుయ్యబట్టారు. ఈ విధానాలవల్ల అన్నిరంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రజాచైతన్యయాత్రలో కావలి పట్టణంలో పదిరోజులు జరుగుతాయన్నారు. ఈ చైతన్యయాత్రలద్వారా ప్రజాసమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేసేవరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణకార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సీనియర్ నాయకులు ఎస్.వెంకయ్య, పట్టణ కమిటి సభ్యులు బి.కృష్ణయ్య, జి.మధుసూధన్‌రావు, నాయకులు ఎస్‌కె.మస్తాన్, బాబురావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధానకార్యదర్శిగా దామిశెట్టి



**కావలి, మార్చి9 ప్రభాతవార్త** వైసిపి రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా కావలి డిబియస్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడిని ఆ పార్టీ నియమించింది. ఆదివారం వైసిపిపార్టీ ఈ జాబితాను విడుదల చేసింది. గతంలో కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంక్ నెల్లూరుజిల్లా డైరక్టర్‌గా దామిశెట్టి కొనసాగారు. వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి దామిశెట్టి అభిమానపాత్రుడుగా వైసిపిపార్టీలో కొనసాగుతున్నారు. ఈ పదవి రావడంతో ఆయనకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## వైద్య కళాశాలలకు పి.పి.పి మోడల్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి

బిట్రగుంట మార్చి 9(ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్‌లో కొత్త వైద్య కళాశాలలకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) నమూనాను అమలు చేయాలని ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని పునః పరిశీలించాలని రాష్ట్ర ప్రజా ఆరోగ్య వేదికఅధ్యక్షులు డాక్టర్ ఎం.వి. రమణయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తిచేశారు. ఈ నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాం అని పేర్కొన్నారు.. ప్రజలకు వైద్యం అందించడం మరియు ఆరోగ్యాన్ని సంరక్షించడం ప్రభుత్వ అత్యున్నత బాధ్యత అని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము. ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన వైద్య విద్యను పి. పి. పి నమూనా ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వలన ఆంధ్రప్రదేశ్ పౌరులకు ఆరోగ్య లభ్యత, వైద్య ఖర్చులను భరించగలిగే సామర్థం మరియు ప్రాథమిక హక్కు గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఈ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని గత ప్రభుత్వాన్ని కోరుతూ మేము గతంలో ఒక వినతిపత్రం సమర్పించాము. ప్రజల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సమానమైన వైద్యం అందించాలని మరియు వైద్య సేవల వాణిజ్యీకరణను నిరోధించలంటే ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలని మేము నొక్కిచెప్పాము.గతంలో ప్రభుత్వం ప్రారంభించిన 17 వైద్య కళాశాలల్లో 10 కళాశాలలను పిపిపి మోడల్‌లోకి మార్చడం, అలాగే ఈ చట్టం కింద కొత్త కళాశాలలను స్థాపించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం.ఇది ప్రభుత్వ మునుపటి వైఖరిని గణనీయంగా తిప్పికొట్టడాన్ని సూచిస్తుంది.ముఖ్యంగా, మీ పార్టీ గతంలో స్వయం-ఆర్థిక సీట్లను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించింది. అంతేకాకుండా గత ఎన్నికల సమయంలో దీనికి సంబంధించిన అన్ని ప్రభుత్వ ఉత్తర్వులను (జిఓఎస్) రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ అనుగుణంగా తీసుకొన్న నిర్ణయంను ఉపశమహరించుకోవాలని డిమాండ్ చేసారు.

## వాసవీక్లబ్ నేతృత్వంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ




బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం వాసవీక్లబ్ నేతృత్వంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారుఈకార్యక్రమం వాసవీ క్లబ్ బుచ్చి ప్రెసిడెంట్ మాలేపాటి రవికుమార్ నేతృత్వంలో నిర్వహించారు. అలాగే ఆశా వర్కర్లను సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు.బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్స్‌ని సన్మానించి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు సోల్లేటి ప్రబాకర్,కారంశెట్టి ప్రసాద్,గాదంశెట్టి శ్రీనివాసులు,సి.పి.ఆర్, చిన్ని సుబ్బారావు,బచ్చు సుబ్బారావు, సెక్రటరీ కనిగెల్పుల విశ్వనాద్,ట్రెజరర్ పరిమికిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో విద్యార్దులు పరీక్ష అట్టలు పంపిణీ



**బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి బాలికలకు లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో పరీక్ష అట్టలు , విద్యాసామాగ్రిని పంపిణి చేశారు.ఈకార్యక్రమం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం సెక్రటరీ పి .మస్తాన్‌బాబు,ట్రెజరర్ సరాబు వెంకటనాగేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారు. ప్రతి విద్యార్ధి ర్యాంకులు సాధించాలని వారు కాంక్షించారు.ఈకార్యక్రమంలో పాస్టు ప్రెసిడెంట్లు దర్శిబాలు, సప్తగిరి వెంకటేశ్వర్లు, పైడా రవీంద్రబాబు, తన్నీరు సుధాకర్, గుబ్బా సూర్యనారాయణ, తిరివీధి రాజేంద్ర లతీష్‌రెడ్డి,రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ కొనేవాళ్లు లేక వెలవెలబోతున్న చికెన్ దుకాణాలు



**దగదర్తి, మార్చి 9, ప్రభాతవార్త** దగదర్తి మండల ప్రాంతమైన దగదర్తి గ్రామంలో చికెన్ కొనుగోలు చేసే వారు లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. చికెన్ తింటే బర్డ్‌ఫ్లూ వస్తుందని అపోహతో గ్రామ ప్రజలు చికెన్ తినటమే మానేశారు. అధికారులు కోళ్లఫాం యజమానులు చికెన్, కోడిగుడ్డు తినటం వల్ల బర్డ్‌ఫ్లూ రాదని మన జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదని ఎంతగానో ప్రచారం చేస్తున్నా ప్రజల్లో మాత్రం భయం వీడటం లేదు. అందువల్ల చికెన్ కొనుగోలు చేసే వారు లేక చికెన్ దుకాణాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వాటిపై ఆధారపడేవాళ్లు జరుగుబాటు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో భయం పోయేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దుకాణాల నిర్వాహకులు, వాటిమీద ఆధారపడ్డ వాళ్లు కోరుతున్నారు.

## నేటితో ముగుస్తున్న ప్రధానమంత్రి అవాస్ యోజన దరఖాస్తు

**వరికుంటపాడు, మార్చి 9 ,ప్రభాతవార్త** మండలంలోని 24 పంచాయతీల పరిధిలో గల ఇటీవల 1034 మంది లబ్దిదారులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద నిరుపేదలు పక్కా గృహాలు కొరకు 1034 మంది దరఖాస్తు చేసుకున్నారని హౌసింగ్ ఏఈ సయ్యద్ పీరాన్ తెలిపారు. ఈ పథకంలో ఎవరైతే అర్హత కలిగిన లబ్దిదారులు ఉన్నారో వాళ్ళు ఎస్సీ, ఎస్టీ, బీసీ వారు అయితే కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పొజిషన్ పత్రం, ఓసీ వారైతే ఆదాయ ధృవీకరణ పత్రాలు, పొజిషన్ పత్రం మండల కేంద్రంలోని హౌసింగ్ ఆఫీసు నందు సోమవారం మధ్యాహ్నం లోపల అందించాలని తెలియజేశారు. సోమవారం మధ్యాహ్నం లోపల దరఖాస్తు చేసుకున్న వారు ఇన్‌కమ్ సర్టిఫికేట్, పొజిషన్ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్ ఇచ్చిన వారి పేర్లను పంపడం జరుగుతుందని ఏఈ సయ్యద్ పీరాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

## భర్త వేధింపులతో మహిళ ఆత్మహత్య

**నెల్లూరు క్రైం, మార్చి 9, ప్రభాతవార్త :** కష్టసుఖాల్లో తోడుంటానని మాట ఇచ్చిన భర్త మాట తప్పడమే కాకుండా వేధింపులకు గురి చేయడంతో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సంత పేరట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక పొర్లు కట్ట ప్రాంతానికి చెందిన సమీనా (30) బత్తునుండి విడాకులు తీసుకుని తన ఇద్దరు బిడ్డలతో జీవిస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన మున్నా తన భార్యతో విభేదించి దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమెకు ఆమె బిడ్డలకు తోడుగా ఉంటానని మున్నా నమ్మబలికి ఆమెను వివాహం చేసుకున్నాడు. త్రుత కొద్దిరోజులపాటు సఖ్యంగా సాగిన వీరి సంసారంలో కలతలు మొదలయ్యాయి. మొదటి భర్తతో కలిగిన సంతానం పట్ల మున్నా ప్రవర్తిస్తున్నవి తీరుపై తరచు నాకు ఆయనకు మధ్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శనివారం తన భార్యతో గొడవపడిన మున్నా ఇంట్లోంచి బయటికి వెళ్లిపోయాడు. ఆదివారం ఉదయం సమీనా ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటనను సమీనా కుమారుడు తన అమ్మమ్మకు చెప్పడంతో ఆమె ఫోటో కొట్టిన సంఘటన స్థలాన్ని చేరుకుని సంతపేట పోలీసులకు తన అల్లుడి పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సంతపేట సిఐ దశరథ రామారావు దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## వ్యక్తిగత విషయాలు మాట్లాడితే దేనికైనా సిద్ధం ఎంపీటీసీ



**కొడవలూరు, విడవలూరు మార్చి 9 ప్రభాతవార్త :** నెల్లూరు మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు వ్యక్తిగత విషయాలను ప్రసంగించడం పద్ధతి కాదని యల్లయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర పేర్కొన్నారు. మండలంలోని పెమ్మా రెడ్డి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ విషయాల గురించి మాట్లాడే స్థాయి నీది కాదని హెచ్చరించారు. నీవు ఎలా ఆస్తులను సంపాదించుకున్నావో అందరికీ తెలిసిందే ఒకరిని మాట్లాడే ముందు నువ్వేంటో తెలుసుకోవాలి, ఇదే విధంగా వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడితే దేనికైనా సిద్ధమని మండిపడ్డారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు భూలోకం విజయ్ కుమార్, తువార ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో ఎన్నుకోబడిన ఎంపిటిసి పై ఇలా వ్యక్తిగతంగా మాట్లాడడం సరైన విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, బండి కిరణ్ కుమార్, కోదూరు సుధాకర్ రెడ్డి,బుజ్జి రెడ్డి, బండి అనిల్ కుంబ్లే, బద్దిపూడి సూర్య, చెక్క మదన్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డును సాధించిన సెన్సోడైన్

**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త-విద్య** ఇటీవల జరిగిన మహాకుంభ్‌లో ఒక్కరోజులోనే27396మందికి దంత పరీక్షలు పూర్తిచేయటం ద్వారా తమ సంస్థ గిన్నీస్ వరల్డ్ రికార్డును సొంతంచేసుకోవటం జరిగిందని సెన్సో స్రడైన్ ఇండియా సబ్‌కాంటినెంట్ కేటగిరి లీడ్ కిప్లే పేర్కొన్నారు. ఆదివారం స్దానిక పిఎంఆర్ లో విలేకరుల సమావేశంనిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తమ ఉత్పత్తి వినియోగదారుల నెన్సిటివిటీని ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు కృషిచేస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా తమ సంస్ద చిల్‌టెస్టు లను నిర్వహిసు ్తందన్నారు. మహాకుంభ్‌లో సుమారు 200కుపైగా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయటం ద్వారా ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకోగలిగామన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్‌ధోబ్లే మాటాల్డఉతు దేశంలో నోటి ఆరోగ్యంపై అవగాహన పెంచే సెన్సోడైన్‌ద్వారా తాము ఒప్పందం కుదుర్చుకోవటం సంతోషంగా ఉందన్నారు. నోటి ఆరోగ్యాన్ని పెపొందించేందుకు తాము ఎల్లపుడూ కృషిచేస్తామన్నారు. మార్చి 20న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్బంగా ఓ పెద్దఉద్యమానికి నాంది పలుకుతుందన్నారు. ప్రజలు వారి వారి నోటి ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు డిజిటల్ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రవీంద్రబాబు మృతి బాధకారం



**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త-విద్య** సింహపురిలో అందరికి సుపరిచితులైన సాయినాధన్ అండ్ కో అధినేత శ్రీ పత్తి రవీంద్ర బాబు గారి మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిథి, రాష్ట్ర టిడ్కోఛైర్మన్ వేములపాటిఅజయ్ కుమార్ పేర్కొన్నారు. పత్తి రవీంద్రబాబు కుటుంబానికి తమ కుటుంబానికి అనాది నుంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు .రవీంద్ర బాబు మృతి మిక్కిలి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. రవీంద్ర బాబు కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అలాగే వారికుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

## ఎమ్మెల్యే దంపతులకు వేదం పండితుల ఆశీర్వాదం



బిట్రగుంట మార్చి 9(ప్రభాతవార్త): కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలాలలో భాగంగా ఆదివారం గిరిప్రదక్షణలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దంపతులు శ్రీస్వామివారు, అమ్మవార్ల దర్శనం అనంతరం వారికి ఆలయ ఈఓ రాధాకృష్ణ, ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణ ఆచార్యులు వేదమంత్రాలతో ఆశీర్వాదించి ప్రసాదాలు అందచేశారు.

## రైతులకు వెంటనే గిట్టుబాటు ధర కల్పించాలి పోలిరెడ్డి అశోక్ రెడ్డి



**విడవలూరు, మార్చి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని చౌకచర్ల రైతు పోలిరెడ్డి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రబి సీజన్ ధాన్యం విషయంపై ముఖ్యంగా 5204 రకం మసూరి రేటు గురించి చాలా తక్కువ ఉందని గత నెల రోజులుగా జరుగుతున్న సమస్య మీద కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అదేవిధంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కలెక్టర్ జాయింట్ కలెక్టర్, రైస్ మిల్లర్లు సివిల్ సప్లై అధికారులు వ్యవసాయ శాఖ అధికారులతో పలు దఫాలుగా చర్చలు జరిపి, శుక్రవారం ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ధాన్యం ఒక పుట్టికి 19720 రూపాయలు. ఒక పుట్టికి 17శాతం తేమ ఉంటే నెమ్ముశాతం ఇవ్వకుండా 19720 రూపాయలు వచ్చేటట్టు అవి కూడా 48 గంటల్లో రైతుల అకౌంట్లోకి నగదు అనేది జమ చేయడం జరుగుతుందని తెలిపారు. దానికి రైతులు ఆమోదించడం జరిగిందని చెప్పారు. 17శాతం నెమ్ము ఉంటే ఒక తూము బస్తాకి అరకేజీ అదే విధంగా 19శాతం ఉంటే ఇంకొక అర కేజీ 20శాతం ఉంటే ధాన్యాన్ని కోత కోయడం జరుగుతుంది. సాధారణంగా రైతులు ధాన్యం దిగుబడి వచ్చే సమయానికి దాదాపు 22 నుంచి 24 లోపు తేమ శాతం ఉండడం జరుగుతుంది కనుక పంటని బాగా ఎండిన తర్వాతే కోసుకోవాలని లేదంటే రైతు నష్టపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ప్రభుత్వం వారు రైతులు పంట కోసుకునే సమయానికి ముందుగా కొనుగోలు కేంద్రం వారికి తెలియజేస్తే హమాలీలని ధాన్యం బ్యాగుల్ని ట్రాన్స్పోర్ట్ అన్ని ప్రభుత్వమే రైస్ మిల్లర్లతో పని లేకుండా కొనుగోలు చేస్తుందని పోలిరెడ్డి అశోక్ రెడ్డి తెలియజేశారు. అయితే కిందిస్థాయి అధికారులు రైస్ మిల్లర్లు దీన్ని కోఆపరేట్ చేస్తారా లేదా అనిదాదాపు 300 రైస్ మిల్లర్ అటాచ్ చేసినారు. అయితే రైస్ మిల్లర్లకి ప్రభుత్వం ఆదేశాలు జారీచేశారు. రైతులు దగ్గర 17 వేలు నుండి 17 వేల ఐదువందలు వరకు ధాన్యం సేకరిస్తే రైస్ మిల్లర్ల మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలియజేసింది. ప్రభుత్వం ద్వారా ఒకటే కోరుకుంటున్నాం రైతులకి మద్దతు ధర కల్పించి తక్షణమే వాళ్ళ ధాన్యాన్ని సేకరించి వాళ్లకి త్వరగా నగదు అనేది బదిలీ చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గల్లా సుమన్, నగల్ల మధుసూదన్, ఇండ్ల మల్లికార్జున, తూము మాధవ్ ,పోలిరెడ్డి సుధాకర్ రెడ్డి, బయ్యాశ్రీనివాసులు, అలగరివెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పీటర్ కెనాల్ పూడిక తీయాలి




**కోవూరు, మార్చి9 ప్రభాతవార్త :** కోవూరు ప్రధాన కేంద్రంలో అస్తవ్యస్తంగా మురికి కంపుగా ఉన్న పీటర్ కెనాల్ కాలువ పూడిక తీసి దానిని శుభ్రం చేయాలని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల సాధనకై ప్రజా ఐతన్య యాత్రలో భాగంగా ఆదివారం కోవూరు బజార్ సెంటర్‌లో చేపల మార్కెట్ వద్ద ఉన్న పీటర్ కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు గండవరపు శేషయ్య మాట్లాడుతూ ఈ పీటర్ కెనాల్ కాలువ అపరిశ్రుభంగా ఉండడం వలన ఈ ప్రాంత ప్రజలు అంటురోగాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో కోవూరు చెరువు నుంచి పంట కాలువగా ఉన్న ఈ పీటర్ కెనాల్ ఉన్న భూములన్నీ రియల్ ఎస్టేట్‌గా మారిపోవడంతో సాగు నీరు అవసరం లేకుండా పోయిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఈ కాలువను డ్రైనేజీగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుజ్జయ్య, నేతలు సుబ్బారావు, అఫ్రోజ్, తిరువీధి రమేష్, సర్దార్ అహ్మద్, మోహన్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

## క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, మార్చి9 ప్రభాతవార్త :** పోలీస్ శాఖలో పనిచేసే వారు విధులతో పాటు క్రీడల పట్ల కూడా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసి ఉన్న షటిల్ కోర్టును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఇటువంటి క్రీడలు దేహదారుడ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. ఈపోలీస్‌స్టేషన్ ప్రాంగణాన్ని ఆకర్షనీయంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దిన సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్,పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, నియోజకవర్గ పరిధిలోని సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

## శ్రీవేణుగోపాలస్వామి వారి అంకురారోపణ



**బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మో త్స వాలలో భాగంగా అంకురారోపణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధ ల నడుమ నిర్వహించారు. ఉభయకర్తలు సూరా శ్రీనివా సు లురెడ్డి దంపతులు అత్యంత భక్తి శ్రద్దలతో పుట్టమట్టి తీసుకొని వచ్చారు.ఆలయాన్ని అత్యంత సుందరంగా పూలతో అలంకరించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ధ ప్ర సా దాలు అందజేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పెన క(ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. అర్చకులు మేళ్ళ చెరువు ఆంజ నేయశర్మ నిర్వహించారు.

## పేదలకు కుట్టు మిషన్లు పంపిణి



**బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో పేదలకు కుట్టు మిషన్లు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ ఎం.గౌతమ్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ టి.వి .కిషోర్, రీజనల్ చైర్మన్ కె.లీలాదర్‌రెడ్డి, ముఖ్య అతిధిలుగా పాల్గోన్నారు. ఈకార్యక్రమం బుచ్చి లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం, సెక్రటరీ పి .మస్తాన్‌బాబు,ట్రెజరర్ సరాబు వెంకటనాగేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారు. పేద మహిళలకు రెండు మిషన్లు అందజేశారు.ఈ సందర్బంగా అతిధులు మాట్లాడు తు బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్‌ఏర్పాటు చేసినప్పటి నుండి ఎన్నో ప్రజాలకు మంచిమంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. పాస్టు ప్రెసిడెంట్లు దర్శిబాలు,సప్తగిరి వెంకటేశ్వర్లు,పైడా రవీంద్ర బాబు, తన్నీరుసుధాకర్, గుబ్బా సూర్యనారాయణ, తిరివీధి రాజేంద్రలతీష్‌రెడ్డి,రామచంద్రారెడ్డి పాల్గోన్నారు.

## వైసిపి రాష్ట్ర వాణిజ్యవిభాగం ప్రధానకార్యదర్శిగా "అమరా"



**కావలి, మార్చి 9 ప్రభాతవార్త** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రనేత, కావలి ప్రముఖ వస్త్రవ్యాపారి, మాజీ కౌన్సిలర్, పలుసంఘాలకు బాధ్యుడు అయిన అమరా వేదగిరిసుబ్బరాయుడును వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శిగా ఆ పార్టీ నియమించింది. దీంతో పలురంగాల్లోని ప్రముఖులు, వివిధ పార్టీలనేతలు అమరాకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈ జాబితాను విడుదల చేశారు. అమరా గతంలో టిడిపి కావలి పట్టణ అద్యక్షుడుగా, ఉపాద్యక్షుడుగా, కార్యదర్శిగా పనిచేసి ఆ పదవులకు వన్నెతెచ్చారు. వైసిపిలో అమరా సతీమణి, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మికి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్‌గాకూడా నియమించారు. వైసిపిపార్టీలో అమరా ప్రముఖపాత్ర పోషిస్తున్నారు. వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా అమ రా కొనసాగుతున్నారు. టిడిపిపార్టీ నేతలతో అమరా నేటికి సన్నిహితసంబంధాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నిన్నగాక మొన్న కావలికి వచ్చిన నుడాఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని కావలిలో అమరా సోదరులిద్దరూ ఆయనను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి వారి మధ్యఉన్న అనుబంధాలను నెమరువేసుకోవడం జరిగింది.

## బుచ్చిలో బిగ్‌సి షాపు సేవలు




**బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా బిగ్‌సి షోరుమ్ ప్రారంబోత్సవం చేయడం ఆనందంగా ఉందని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సేల్స్ అండ్ ఆపరేషన్ కె.వి రవికుమార్ అన్నారు.ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని ఆన్‌లైన్ కన్నా తమ షోరుంలో సర్వీస్ బాగుంటుందని ఆయన తెలిపారు. తమ షాపులో దొరికే మొబైల్ ఫోన్లు,ఏసిలు, స్మార్టు వాచ్‌లు,ఐఫోన్లు అన్ని ఆన్‌లైన్ కన్నా తక్కువకే వస్తాయని చెప్పారు. తమ షాపులో కొన్న ప్రతి వస్తువు మీదు గిఫ్ట్ ఉంటుందని అన్నారు.ప్రజలు షాపులను ఆదరించాలని ఆయన కోరారు. ఈకార్యనరకమంలో రీజినల్ సేల్స్ మేనేజర్ బోయపాటి సుబ్బు, ఫోరం మేనేజర్ సాయికిషోర్, నెల్లూరు మేనేజర్ తేజా, సురేష్, చంద్రశేఖర్,దినేష్ తదితరులు పాల్గోన్నారు.

## బుచ్చి బాలికల హైస్కూల్ హెచ్‌ఎం సుజాతమ్మకు సన్మానం




**బుచ్చి మార్చి 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ హెచ్‌ఎం సుజాతమ్మను బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ నేతృత్వంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం సెక్రటరీ పి .మస్తాన్‌బాబు,ట్రెజరర్ సరాబు వెంకటనాగేశ్వరరావు మాట్లాడుతు బుచ్చి బాలికల హైస్కూల్‌లో ఉన్న ఉపాద్యాయినిలకు వారు ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పాఠశాలలో బాలికలు జిల్లా స్దాయిలో పదో తరగతిలో మంచి ఫలితాలు సాదిస్తున్నారని,ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ విద్యార్దుల పట్ల తీసుకుంటున్న శ్రద్ద అభినందనీయమని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువ కప్పి పూలమాల వేసి సన్మానించారు.కార్యక్రమంలో పాస్టు ప్రెసిడెంట్లు దర్శిబాలు, సప్తగిరి వెంకటేశ్వర్లు, పైడా రవీంద్రబాబు, తన్నీరు సుధాకర్, గుబ్బా సూర్యనారాయణ, తిరివీధి రాజేంద్ర లతీష్‌రెడ్డి,రామచంద్రారెడ్డి , ఉత్తమ టీచర్స్ అవార్డు గ్రహీత గండికోట సుదీర్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్ధులకు అసౌకర్యాలు లేకుండా పాఠశాల విలీన ప్రక్రియ



కోవూరు, మార్చ్ 9 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా వివాద రహితంగా పాఠశాలల విలీన ప్రక్రియ చేపడతామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మాగుంట లేఅవుట్‌లోని తన నివాసంలో ఆదివారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన వివాదాస్పద జీఓ నెంబర్ 117తో విద్యాశాఖలో గంధరగోళం నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో నెంబర్ 117ను రద్దు చేసిందన్నారు. తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ అధికారులు అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పాఠశాల విలీన ప్రక్రియ చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైతే కోవూరు నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుతం ఉన్న 345 పాఠశాలల సంఖ్యను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చి ఈ సంఖ్యను పెంచేలా కృషి చేస్తామన్నారు. తల్లిదండ్రులు , పాఠశాల విద్యా కమిటీలు కూడా పూరిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర నాయక్, బుచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ సుప్రజ, వివిధ పార్టీ నాయకులు హరికృష్ణ, శ్రీహరిరెడ్డి, వంశీకృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, మురళి, ఐదు మండలాలకు సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం.. చేతల ప్రభుత్వం

త్వరలోనే జిల్లావ్యాప్తంగా మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తాం
జీకేఎన్ కాలువ వెడల్పు బాధ్యత తీసుకుంటా ఎంపీ వేమిరెడ్డి
మంచి మనసున్న వ్యక్తి మనకు ఎంపీ గా ఉండటం అదృష్టం
కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని విధాలా అభివృద్ధి
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం ఎమ్మెల్యే





**కందుకూరు , మార్చి 9, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభు త్వం అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారాచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిం చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తు న్నారని తెలిపారు.కందుకూరు నియోజకవర్గం గుడ్లూ రులో ఆదివారం టిడిపి, జనసేన బిజెపి పార్టీ నాయ కులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి,నెల్లూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్‌అబ్దుల్ అజీజ్ కి, కందు కూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదిక పైన స్వర్గీయ శ్రీ నంద మూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లా డుతూ ఎంపీగా నన్ను, ఎమ్మెల్యేగా నాగేశ్వరరావుని గెలిపించిన తర్వాత ఒక్కసారైనా వచ్చి, నాయకుల ను, కార్యకర్తలను చూడాలన్న కోరికతో ఈ సమావేశం ఆత్మీయ సమావేశం పెట్టడం జరిగిందన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇ లాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరు గుతుందని తెలిపారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరినట్లుగా గొట్టిపాటి కొండపనాయుడు కెనాల్ వెడల్పు చేసి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు వచ్చే బా ధ్యతను తాను తీసుకుంటానని ఎంపీ భరోసా ఇచ్చా రు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల వారు వాటర్ ప్లాంట్ కావాలని కోరారని, కచ్చితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే బాధ్యతను వి.పి.ఆర్ ఫౌం డేషన్ తీసుకుంటుందని, త్వరలో ఒక టీం గ్రామా ల్లో పర్యటించి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్య లు తీసుకుంటారని చెప్పారు. అనం తరం వాటి పర్యవేక్షణ బాధ్యతను కూడా ఫౌం డేషన్ ద్వారా చూసుకుంటామని ఎంపీ తెలిపారు. మార్చి 23న ఆత్మకూరులో కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం, ట్రై సైకిళ్ల పంపిణీ నిర్వ హిం చనున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, అప్పుడే ప్రభుత్వం బాగుంటుం ద న్నారు. నాయకులు, కార్యకర్తల ఐకమ త్యమే ప్రభుత్వానికి బలమ న్నారు. సూపర్6 పథ కాలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. కోవూరు నియోజక వర్గంలో మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించామని, త్వరలోనే అన్ని నియోజ కవర్గాల్లో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.క్యాన్సర్ రహిత జిల్లాకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొ నడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్లమెం ట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన నియో జకవర్గంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఏవైతే హామీలు చెప్పామో అవి నెరవేర్చి ప్రజల మనసులు గెలవాలని ఒక ఆలోచనతో ఈరోజు ఆత్మీయ స మావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వివ రించారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి పాలనను గాడిలో పెట్టి, ప్రజలకు సుపరిపాలన అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలి పారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యంగా నియోజకవర్గంలో బిపిసిఎల్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా నిరుద్యోగులుగా ఉన్న యువతీ యువకులకు తప్పకుండా ఉపాధి లభిస్తుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని, నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో రాళ్లపాడు ప్రాజెక్టు ద్వారానే మంచినీటి సరఫరా జరుగుతుందన్నారు. కానీ ప్రస్తుతం రాళ్లపాడు ప్రాజెక్టులో 12 అడుగుల మేర నీరు ఉందని, రాబోయే వేసవి కాలంలో నియోజకవర్గంలో నీటి ఇబ్బందులు లేకుండా జీ.కే ఎన్ కాలువ వెడల్పు చేసి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే.. ఎంపీ గారికి విజ్ఞప్తి కోరారు.నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మా ట్లాడుతూ తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకు లు, కార్యకర్తలు అందరూ కలిసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కృషి చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక కూటమి ధర్మాన్ని పాటిస్తూ అందరి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపటానికి కృషి చేస్తామని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా మహిళలకు ప్రత్యేక పరీక్షలు చేయించారని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి టీడీపీలో ఉండటం గర్వించదగ్గ విషయ మన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పరిశ్రమలను తరిమేస్తే.. సీఎం చంద్రబాబు గారు కంపెనీలు తీసుకువస్తున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెర వేర్చుతున్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరాం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్ర ప్రజలు రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించగల ఏకైక నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు నమ్మికూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని, వారి నమ్మకానికి తగ్గట్లుగా రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా కందుకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బూర్సు మాలకొండయ్య.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండు వా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీ రెడ్డి, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు వాడి శ్రీనివా సు లు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపిటిసి చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణురావూరి వేణు,రాఘవులు,పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామపార్టీ అధ్యక్షులు,మహిళలు పాల్గొన్నారు.

# రెయిన్‌బో స్కూల్ విద్యావిధానం అద్భుతం

- చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళి





**బుచ్చి మార్చి 9 ప్రభావార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రెయిన్‌బో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,సిఐ శ్రీనివాసులురెడ్డి,కమిషనర్ బాలకృష్ణ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పురుషోత్త మ్‌రెడ్డి, మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక, అన్నదాత మణి ,సిదార్ద కాలేజి ప్రిన్సిఫల్ సాగర్, కుమార్‌రెడ్డి,పిడి భీమతాటి వెంకటరమణయ్య వ్యవ హారించారు. ఈకార్యక్రమంలో మొదటగా అతిధు లను ఘనంగా సన్మానించారు.అనంతరం చైర్‌పర్స న్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు రెయిన్‌బో స్కూల్ స్థాపించి నాలుగు సంవత్సరాలు పూర్తి అ యింది. ఈ పాఠశాల వాతావరణం చూస్తుంటే ఎం తో ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం రెయిన్‌బో స్కూల్‌లో పదో తరగతి విద్యార్దులు ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ పాఠశాల డైరక్టర్ చిట్టిబాబు ఎంతో శ్రమించి ఈ పాఠశాలను అభివృద్ధి చేశారని ఆమె ప్రశంసించారు. చిట్టిబాబు కమిట్‌మింట్ ఉన్న వ్యక్తి అని ఆమె అభినందించారు.ఈ పాఠశాలలో ఒక ప్రత్యేక ఉందని అన్నారు. ఇక్కడ ఉపాధ్యాయులందరు మహిళలు కావడం చాలా ఆనందంగా ఉందని,నిజంగా మహిళా సాధికారత రెయిన్‌బో స్కూల్‌లో కనిపిస్తుందని ఆమె ప్రశంసించారు.ఇక్కడ పిల్లలు, వాతావరణం చూస్తుంటే మరలా మనం కూడాచిన్నపిల్లలు అయితే బాగుంటుంది అని పిస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. రెయిన్‌బో స్కూ ల్ మహిళా టీచర్లకు ఆమె ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం సిఐ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు రెయిన్‌బో స్కూల్‌లో కేవలం చదువే కాకుండా విద్యార్దులను క్రీడలలో కూడా ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. రెయిన్‌బో స్కూల్ డైరక్టర్ చిట్టిబాబు పేదరికం నుండి వచ్చిన వ్యక్తి అని పట్టుదల గలగిన ఉపాధ్యాయుడు అని విద్యార్దుల పట్ల ఆయన చూపిస్తున్న శ్రద్ద అబినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా చేశారని అతి ధులు ప్రశంసించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ పల్లిపట్టు ఎలైజర్, ఉపాధ్యాయులు పాల్గోన్నారు. గత సంవత్సరం పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన యాశ్మిన్ అనే విద్యార్ధికి, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి 5 వేలు, మరోకరు 5 వేలు ఆ విద్యార్ధిని బహుకరించారు.

# ఉదయగిరి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి నా లక్ష్యం: ఎమ్మెల్యే



**వింజమూరు, మార్చి 9 ,ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేషన పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని తెలుగు దేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ముఖ్య నాయకులు కూటమి నేతలతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అగ్రరాజ్యమైన అమెరికా నుండి వచ్చి ఉదయగిరి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకేనని అది చేయలేని నాడు నేను విఫలమైనట్లేనని, ఇచ్చిన మాటకు కట్టుబడి రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానని తెలిపారు. అధికారం చేపట్టిన 9 నెలల కాలంలోనే అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు తయారు చేసుకుంటూ, సుమారు 150 కోటతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలియజేశారు. 9 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని క్లుప్తంగా వివరించారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ మెట్ట ప్రాంతానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నూతన విద్యా విధానానికి నాంది పలుకుతూ అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేసి ప్రభుత్వ సంపదను పక్కదారి పట్టించారని, నా ఎస్సీ నా ఎస్టీ నా బీసీ అని చెప్పి అందరిని మోసం చేశారని ఎద్దేవ చేశారు. ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నా మీద ఆరోపణలు చేసే ముందు తెలుసుకొని మాట్లాడాలని నీకు సంస్కారం లేకున్నా నాకు ఉందని తెలిపారు. అదే విధంగా కొన్ని పత్రికలు ఛానెల్స్, యూట్యూబ్ ఛానెల్ వారు పనికట్టుకుని అభూత కల్పనలు ప్రసారం చేస్తున్నారని అందులో వాస్తవం లేదన్నారు. ముఖ్యమంత్రి ఉదయగిరి నియోజక వర్గంలో ఇసుక రీచ్‌లే లేవని, ఇసుక మాఫియా ఎక్కడ జరుగుతుందో తెలపాలన్నారు. అదే విధంగా మద్యం, మైనింగ్ గురించి మాట్లాడుతున్నారని, ప్రభుత్వ నిబంధనల మేరకు సీక్రెట్ టెండర్ల ద్వారా మద్యం షాపులు దక్కించుకుని వారి వ్యాపారం చేస్తున్నారని దాంతో నాకు సంబంధం ఏముందన్నా రు. అదే విధంగా మైనింగ్‌కు ప్రభుత్వం ఇంకా అనుమతులు ఇవ్వలేదని, అలాంటప్పుడు ఇక్కడ మైనింగ్ ఎక్కడ జరుగుతుందని ప్రశ్నించాడు. అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ తరలించారని అభూత కల్పనలు ప్రచారం చేస్తున్నారని అగ్రిగోల్డ్ భూములు ఎక్కడ ఉన్నాయో ఎవరికి తెలుసు అన్నారు. అగ్రిగోల్డ్ భూములకు చెందిన బాధితులు గాని, ఆ సంస్థకు చెందిన ప్రతినిధులు గాని నా దగ్గరకు రాలేదన్నారు. ఎక్కడ అన్యాయం అక్రమాలు జరిగిన ఎట్టి పరిస్థితుల్లోనూ నేను సహించబోనన్నారు. సమ స్యలు ఉన్న వారు నా దగ్గరకు వచ్చి చెప్పుకున్న వారికి అండగా నిలుస్తానని తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులు వారి ఆస్తులు వారు కాపాడుకోవాలని నాపై నిందలు వేయడం, పార్టీ నాయకులపై అబాండాలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంతోషంగా ఉన్నారని కానీ ఒక పెద్ద మనిషి సంతోషంగా లేక ఇవ్వన్నీ ఆయన చేస్తున్న ఘనకార్యమే ఇదంతా అని అందరికి తెలుసు అన్నారు. ఇష్టం వచ్చినట్లు అభూత కల్పనలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకుంటాను అనేది వారి మూర్ఖత్వం అని, సహనం ఓర్పుతో ఉన్నానని, సహనాన్ని పరీక్షించవద్దని ఘాటుగా స్పందించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామ నాయకులు నుండి మండల నాయకులు వరకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యను అధిగమించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంగా మరియు పర్యాటక రంగంగా చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలియజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ఉదయగిరిని అగ్రగామిగా నిలపడమే నా లక్ష్యమన్నారు. కనుక కూటమి నేతలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు ముఖ్య నేతలు జనసేన, బీజేపీ నాయకులు, మహిళా నేతలు తదితరులు ఉన్నారు.

# నేర పరిశీలనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర

జిల్లాలో ఐదువేల సీసీ కెమెరాలు ఏర్పాట
విపిఆర్ దంపతుల చొరవ స్ఫూర్తిదాయకం
జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**కోవూరు, మార్చి 9 ప్రభాతవార్త** :నేర పరిశీలనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లాలో ఐదువేల సీసీ కెమెరాలు ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగిందని పార్లమెంట్ సభ్యులు ఏమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ మైనింగ్ ఇన్ఫ్రా సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా సామాజిక భద్రతకు అవ సరమైన మూడు వాహనాలు సీసీ కెమెరాలు. ఏ ర్పాటు చేయడం ఇతలకు స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు కోవూరు లోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక రక్షణ బాధ్యత నిర్వహించే పోలీసులకు అత్యధిక సాంకేతిక మద్దతు లభిస్తే వారు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు పడు తుందన్నారు నేర పరిశీలనలో సీసీ కెమెరాలు ఎం తగానో దోహదపడతాయి అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీస్ శాఖ డీఏజీ సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు వారి ఆదేశాల ప్రకారం జిల్లాలో సీ సీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిం దన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్,పెన్నా డెల్టా చైర్మ న్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోడూరుకమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్‌విజయలక్ష్మి,నియోజకవర్గ పరిధిలోనిసీఐలు,ఎస్సైలు ఉన్నారు.